






# సింగరేణిని ముంచింది దద్దమ్మ కాంగ్రెస్సే

(మొదటిపేజీ తరువాయి)

ఓటు ఏకైక వజ్రాయుధమని, పరిణితితో ఆలోచించి విచక్షణతో ఓటు వేయాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు.

గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అమ్మ పేరు, బొమ్మ పేరు చెప్పి దళితులను వాడుకున్నారని సీఎం కేసీఆర్ వివరించారు. దళితుల అభివృద్ధి కోసం ఏ మాత్రం పట్టించుకున్నా దళితబంధు పథకం అవసరం లేకుండా పోయేదన్నారు. అంబేడ్కర్‌ను ఎన్నికల్లో ఓడించిందే కాంగ్రెస్ పార్టీ అని, అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది భారత రాష్ట్ర సమితి అని అన్నారు. 24 యేండ్ల క్రితం పుట్టిన బీఆర్ఎస్ పార్టీ చరిత్రను తెలుసుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలే బీఆర్ఎస్‌కు బాస్‌లని, మిగతా పార్టీలలాగా ఢిల్లీలో బాస్‌లు ఉండరని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని, రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని, రైతు బంధు అవసరం లేదని మాట్లాడుతున్నారని, అలాంటి ప్రభుత్వాన్ని మీరు కోరుకుంటున్నారా అని సీఎం కేసీఆర్ ప్రజలను ప్రశ్నిస్తూ సమాధానాన్ని రాబట్టారు.

**జననేత సుమనా?... సూట్‌కేసు నేతలా?**

''సూట్ కేసుల పట్టుకొన వస్తే చాలు గెలిచిపోవచ్చని కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నరు. సూట్ కేసులతో వచ్చే దోపిడీదార్లు కావాలా? లేక జేబులో పైసలు లేకుండా వచ్చే సుమన్‌కావాలా? ఎన్నికలొచ్చేసరికే నాలుగైదు పార్టీలు మార్చి సూట్‌కేసులు పట్టుకొచ్చే నాయకులు కావాల్నా?. సూట్ కేసులల్ల డబ్బులు తెచ్చే వ్యక్తులు ప్రజలకు ఆపదొచ్చిన్నాడు ఉండరు. కానీ ఎలక్షన్లు రాగానే వస్తరు. తెలంగాణ కోసం పేగులు తెగేదాక కొట్లాడి, జైళ్ల పాలయి.. ప్రజలు అవకాశమిస్తే గెలిచి, ఎంపీ అయి, ఇప్పుడు ఎమ్మెల్యేగా పని చేస్తున్న నిఖార్సుగున్న సుమన్ లాంటి నాయకులు కావాల్నా? తేల్చుకోవాలి'' అని సీఎం కేసీఆర్ సూచించారు.

**గోల్‌మాల్ గోవిందంగాళ్లు మనకు అవసరమా?**

''పేకాట క్లబ్బులు పెట్టి ప్రజల పైసలను కొల్లగొట్టే కాంగ్రెసోళ్లు మంచిర్యాలలో మోపైంద్రు. మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అలాంటోడే. గోల్ మాల్ గోవిందం గాండ్లను ప్రజలు గోల్‌మాల్ చేసి వదిలిచ్చుకోవాలె. ఎన్నికలు అనగానే సూటికేసు బాపతి గాళ్లు, పేకాట క్లబ్‌లు పెట్టి పైసల్ సంపాదించిన వారు వస్తున్నారని, వారిని గమనించాలి'' అని సీఎం కేసీఆర్ సూచించారు. చెన్నూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బాల్క సుమన్ చేసిన అభివృద్ధిని, అంతకంటే ముందు జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకొని వచ్చే ఎన్నికల్లో తీర్పు నివ్వాలని కోరారు. అంతకు ముందు పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి బోడ జనార్దన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్, వైఎస్ఆర్‌టీపీ చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నగేష్, బీజేపీ ఎస్సీ మోర్చ నాయకులు పత్తి శ్రీనివాస్‌లకు కేసీఆర్ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**సీఎం కేసీఆర్‌కు బాల్క సుమన్ విజ్ఞప్తులు**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం వేలాది కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, ఈ ప్రాంత ప్రజలు కోరుతున్న మరికొన్ని కోరికలను తీర్చాలని చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు కోల్ ఇండియా మాదిరిగానే పెర్క్ ట్యాక్స్‌ను యాజమాన్యమే చెల్లించాలని, సింగరేణిలోని ఖాళీగా ఉన్న క్వాటర్లను రిటైర్డ్ కార్మికులకే అందించాలని, మందమర్రిలో డిగ్రీ కళాశాల, 50 పడకల ఆస్పత్రి, తోళ్ల పరిశ్రమల ఏర్పాటుతో పాటు మందమర్రి పారిశ్రామిక ప్రాంతం ఏజెన్సీలో ఉన్నందున మున్సిపాలిటీ ఎన్నికలు జరగడం లేదని, దాన్ని తొలగించాలని, కాళేశ్వరం బ్యాక్ వాటర్ ద్వారా ముంపుకు గురవుతున్న పంటలకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేయగా రాష్ట్ర ముఖ్యమంత్రి వాటిని పరిశీలిస్తానని హామీ ఇచ్చి బాల్క సుమన్‌ను వచ్చే ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో గెలిపిస్తే అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సభలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్సీలు మధుసుదనాచారి, రఘువోత్తం రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు గడ్డం అరవిందరెడ్డి, మాజీ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పూస్కూరి రామ్మోహన్ రావు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వాళ్లొస్తే అధోగతే!

- దేశం వెనకబాటుతనానికి కాంగ్రెస్ విధానాలే కారణం
- వందేళ్లలో జరగాల్సింది పదేళ్లలోనే మనం సాధించాం
- అదొక జాతీయ పార్టీనా? సిద్ధాంతం లేదాయె..
- రాష్ట్రానికో నీతి అమలు
- వాళ్లదంతా ఏ ఎండకు ఆ గొడుగుపట్టే రకం
- అలాంటోళ్లు మనకవసరమా?
- మంథని, పెద్దపల్లి ప్రజాశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

**పెద్దపల్లి/ఉమ్మడి కరీంనగర్, ప్రభన్యూస్ బ్యూరో:** దేశం వెనుకబడి పోవడానికి కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు విధానాలే కారణమని సీఎం కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మొదటి నుంచి సరైన విధానాలు అవలంబించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితులు ఉండేవి కావన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మంథని నియోజకవర్గ కేంద్రంలో, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. తొలుత మంథని సభలో మాట్లాడుతూ దేశంలో రైతుల గురించి గానీ, దళిత బిడ్డల గురించి గానీ, గిరిజన ఆదివాసీల గురించి గానీ కాంగ్రెస్ పార్టీ సరైన పద్ధతిలో ముందుకు వెళ్తే ఇవాళ దేశం ఇట్ల ఎందుకుంటుండె అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి హైకమాండ్ ఢిల్లీలో ఉండదు. మన బాసులు తెలంగాణ ప్రజలే. ప్రజలు ఏది కోరితే అదే జరుగుతది. మన నిర్ణయాలు ఇక్కడే జరుగుతాయి. కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఢిల్లీలో స్విచ్ వేస్తేనే ఇక్కడ లైట్లు వెలుగుతాయి. ఇవన్నీ వట్టి పోసిగాళ్లే. టికెట్ల కోసం ఆఫీసులు కాలబెట్టుకుంటున్నారు. అలా లేదు మన దగ్గర. అందర్నీ బ్యాలెన్స్ చేసుకుని ముందుకు పోతున్నాం. వారికి డజన్ మంది సీఎంలు. ఏడాదికి ఎంత మంది మారుతరో తెలియదు అన్నారు. కర్ణాటకలో ఏం జరుగుతుందో చూస్తున్నాం. ఒక నిశ్చితమైన అభిప్రాయం లేకుండా, ఒక సిద్ధాంతం లేకుండా, రాష్ట్రానికో నీతి పెట్టారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రకటించిన స్కీమ్స్ ఛత్తీస్‌గఢ్‌లో పెట్టారా..? పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లో చేస్తున్నారా..? ఏ ఎండకు ఆ గొడుగు పట్టి ఎన్నికలు అయిపోగానే బయటపడాలనేది కాంగ్రెస్ పని అని కేసీఆర్ ధ్వజమెత్తారు. 2004లో తెలంగాణ ఇస్తామని పొత్తు పెట్టుకున్నారు కాంగ్రెస్ నాయకులు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చింది. కానీ రాష్ట్రాన్ని వెంబడే ఇవ్వలేదు. 15 ఏండ్లు మోసం చేశారు. ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం పట్టించే పనిచేశారు. మళ్లీ ఉద్యమాన్ని నాశనం చేసే పరిస్థితి చేశారు. మనం మొండిగా ఉండి.. కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో తేలాలని వదిలేది లేదని మొండిగా పోయినం. చావు అంచులకు పోయి ఆమరణ దీక్ష చేస్తే తెలంగాణ ప్రకటన చేశారు. మళ్లా వెనక్కి వెళ్లారు. మళ్లా చాలా మంది పిల్లలు చనిపోతే, మనం కొట్లాడితే అప్పుడు దిగొచ్చి తెలంగాణ ఇచ్చారని కేసీఆర్ తెలిపారు. మన కంటే వెనుకకు స్వాతంత్ర్యం వచ్చిన చైనా కూడా ఎంతో ముందుకు దూసుకుపోయి అమెరికాతో పోటీ పడుతున్నది. మరె మనకు ఈ గతి ఎందుకు..? ఇవి ఆలోచించకుండా గుడ్డిగ ఓటేస్తే మంచి ఫలితం రాదు. దెబ్బతింటం. అందుకే ఆలోచించకుండా, బాధ్యత లేకుండా ఓటు వేయొద్దని నేను కోరుతున్నా అంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంథనిలో పీవీ నర్సింహారావు హయాంలో మొదలుపెట్టిన రింగ్ రోడ్డును ఎవరూ పూర్తి చేయలే. పుట్ట మధు వచ్చినంకనే నా వెంటపడి దాన్ని పూర్తి చేసిండు. అనేక గ్రామాలకు రోడ్లు లేకుండె. నదుల మీద బ్రిడ్జిలు లేకుండె. నా వెంటపడి కొన్ని వందల కిలోమీటర్లకు రోడ్లు వేయించిండు. పలిమెల, పంకెన లాంటి మారుమూల ప్రాంతాలకు కూడా రోడ్లు వేయించిన ఘనత పుట్ట మధుది. ఆయన ఎంత చేయాల్నో అంత చేసిండు. కానీ మీరే ఆయన పని చేసింద్రు. అంటూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను ఓడించడంపై సీఎం ప్రశ్నించారు. కొంతమంది నాయకులు పైసల కోసం అమ్ముడుపోవచ్చు.. కానీ మంథని ప్రజలకు చైతన్యం ఉంది.. నీవేం రంది పడాల్సిన అవసరం లేదని మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారు.




**వందేళ్లలో ప్రశాంతంగా ఉంది.. ఈ పదేళ్లలోనే...**

తెలంగాణ రాష్ట్రం గత పదేండ్ల నుంచి ప్రశాంతంగా ఉంది. ఈ 100 ఏండ్లలో ఈ పదేండ్లే తెలంగాణ ప్రశాంతంగా ఉన్నది. కర్ఫ్యూ లేదు.. పంచాయితీ లేదు.. లొల్లి లేదు. మంచిగా ఉన్నది.. అందరం కలిసిమెలిసి బతుకుతున్నాం అన్నారు కేసీఆర్. పెద్దపల్లి ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతూ, అదే కాంగ్రెస్ ఉన్నప్పుడు తెల్లారితే కర్ఫ్యూ, మతకల్లోలాలు, ఆ పంచాయితీలన్నీ ఎవరు పెట్టారో ఆలోచించాలి. ఓటు అనేది ముఖ్యం. పాలిటిక్స్ కూడా చాలా ముఖ్యం. రాయి ఏందో.. రత్నం ఏందో గుర్తు పట్టాలి. పార్టీల వైఖరి కూడా చాలా ముఖ్యం అని కేసీఆర్ అన్నారు.

**మనోహర్ రెడ్డికి స్వార్థం లేదు**

ఈ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న మనోహర్ రెడ్డి విద్యావేత్త. ఎమ్మెల్యే అయ్యాడు. నిస్వార్థంగా పని చేస్తడు. స్వార్థం లేదు. ఈ పదేండ్లలో ఒక్క రోజు కూడా వ్యక్తిగత పనుల గురించి అడగలేదు అంటూ కితాబు ఇచ్చారు. నాటకాలు వేసుడు రాదు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడుతాడు. అరమరికలు లేకుండా నిజాయితీగా ఉంటడు. దొంగ ధర్నాలు, దొంగ దీక్షలు చేసుడు ఆయనకు రాదు. సాదాసీదాగా మీ మధ్య ఉండే వ్యక్తి. మీ కోసం పని చేసే వ్యక్తి. లక్ష ఓట్ల మెజార్టీతో మనోహర్ రెడ్డిని గెలిపించాలని కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# వాళ్లకు అధికారమిస్తే అమ్మేస్తారు!



(మొదటిపేజీ తరువాయి)

నీరు ఇచ్చుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు చేయని స్కాం అంటూ లేదన్నారు. ఏ టూ జెడ్ స్కాంలు చేసింది కాంగ్రెస్ పార్టీ పాలనలోనేనని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని వెల్లడించారు.

**స్కాంగ్రెస్ పాపాల పుట్ట..**

పూర్వం కవులు శతకపద్యాలు రాసినట్టు, చిత్రగుప్తుడు మనుషుల పాపాల చిట్టా రాసినట్టు.. ఇప్పుడు కాంగ్రెస్ పాపాల గురించి శతకాలు, గ్రంథాలు రాయాల్సి వస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రూపొందించిన తెలంగాణలో కాంగ్రెస్ పాపాల శతకం స్కాంగ్రెస్ పుస్తకాలను హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన ఆవిష్కరించారు. రాష్ట్రానికి, దేశానికి కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అత్యధికకాలం పాలించిన పార్టీ... దేశాన్ని పూర్తిగా గాలికి వదిలేసి దోచుకోవడమే పనిగా పెట్టుకుందన్నారు. ఆ పాపాల చిట్టాలను రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలు తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై, తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు చేసిన ద్రోహాన్ని, దేశంలో చేసిన స్కాములను పుస్తకరూపంలో తీసుకొచ్చిన సోషల్ మీడియా విభాగాన్ని ఆయన అభినందించారు.

**శతాధిక ద్రోహం చేసిన కాంగ్రెస్‌కు ఓటు ఎందుకు వేయాలి..?**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి చేసిన ద్రోహం, అన్యాయాలను వివరిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ పాపాల శతకం అనే పుస్తకాన్ని రూపొందించారు. హైదరాబాద్ స్టేట్‌ను ఆంధ్రా ప్రాంతంతో కలపడం మొదలు.. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు బలిగొన్న యువకులు, ఉద్యమకారుల గురించి ఈ పుస్తకంలో వివరించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు, నీళ్ల కష్టాలు, అన్నదాతల కన్నీరు, ఆత్మహత్యలు, నేతన్నల ఉరితాళ్లు, పదవుల కోసం పాకులాడుతూ..సాగునీటి రంగంలో తెలంగాణకు కాంగ్రెస్ చేసిన అన్యాయం, సుసంపన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎలా పడావుబెట్టిందనే విషయాలను ఇందులో తెలియజేశారు. ఇలాంటి కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలి..? అని ఆ పార్టీని ప్రశ్నిస్తూ జనంలోకి వెళ్లబోతున్నారు.

**ఏ టూ జెడ్ స్కాముల పార్టీ..**

కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీ అనే పేరుందని భారాస విమర్శలు ఎక్కుపెట్టింది. బొగ్గు నుంచి కామన్ వెల్త్ గేమ్స్ దాకా దేన్నీ వదల్లేదు. చివరకు ఆర్మీ వాహనాల కొనుగోలులోనూ తమ కక్కుర్తి ప్రదర్శించింది. అగస్టా వెస్ట్ లాండ్ స్కాం, బోఫోర్స్ స్కాం, ఆర్మీ వాహనాల కొనుగోలు స్కాం, కోల్ స్కాం, 2జీ స్కాం, ఇలా చెప్పుకుంటూ పోతే స్కాంగ్రెస్ చిట్టా చాలా పెద్దగా ఉంటుందని ఆ పుస్తకంలో పేర్కొన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్లు వై.సతీష్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# బీసీ వ్యతిరేక పార్టీ బీజేపీనే

## మోడీ వ్యాఖ్యలకు మంత్రి కేటీఆర్ కౌంటర్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** తెలంగాణ పర్యటనలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై భారాస వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా మోదీని, బీజేపీ పార్టీని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. రాహుల్ వచ్చి.. మమ్మల్ని మీ బీ టీమ్ అంటారని, ఇప్పుడు మీరొచ్చి... మేము కాంగ్రెస్ సీ టీమ్ అంటున్నారు. మేం బీజేపీకి బీ టీమ్ కాదు, కాంగ్రెస్ కు సీ టీమ్ కాదు. మాది ముమ్మాటికీ తెలంగాణ టీమ్. తెలంగాణ ప్రజల హక్కుల కోసం.. ఎవరితోనైనా.. ఎక్కడి దాకైనా పోరాడే ఏకైక టీమ్. నిన్నటి దాకా మత రాజకీయం చేశారు. నేడు కుల రాజకీయానికి తెర తీశారా? పదేళ్ల మీ హయాంలో.. దేశంలోని బీసీలకు మిగిలింది వేదన... అరణ్య రోదనే. కనీసం బీసీల జనగణన కూడా చేయని పాలన మీది..కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను పెట్టని ప్రభుత్వం మీది. అందుకే బీజేపీ ముమ్మాటికీ బీసీల వ్యతిరేక పార్టీయే. బీసీలంటే మీ దృష్టిలో బలహీనవర్గాలు కానీ.. మాకు బీసీలంటే.. బలమైన వర్గాలు. రాష్ట్రంలోని బీసీలకు పదవులే కాదు.. అనేక పథకాలిచ్చిన ప్రభుత్వం మాది. టీఎస్పీఎస్సీ పేపర్లు లీక్ చేసిందే మీ బీజేపీ నేతలు. నిందితులతో వేదిక పంచుకుని.. మాపై నిందలా మోడీ జీ..? దర్యాప్తు సంస్థల దుర్వినియోగంలోకాంగ్రెస్ నే మించిపోయింది.. మీ బీజేపీ ప్రభుత్వం. ఒక్కసారి కూడా రుణమాఫీ చేయని మీరు..రెండుసార్లు సంకల్పించిన మా సర్కారుపై విమర్శలు చేయడం నిజంగా విడ్డూరం అంటూ ట్విట్టర్ వేదికగా మోదీకి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి అని వెల్లడించారు.

# అలంపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యేకు షాక్

- విజేయుడికి భారాస బీ ఫామ్
- పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్సీ చల్లా
- టిక్కెట్ కోల్పోవడంతో ఎమ్మెల్యే అనుచరుల ఆగ్రహం
- రెడ్డిల పెత్తనాన్ని అడ్డుకున్నందుకే టిక్కెట్ దక్కలేదు
- చల్లా అక్రమాలకు వంతపాడనందుకే కక్ష
- ఎమ్మెల్యే వర్గం ఆరోపణల వెల్లువ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం వర్గానికి భారాస షాక్ ఇచ్చింది. ఆయన స్థానంలో మరొకరికి బీ ఫామ్‌ను అందించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంకు మొదటి జాబితాలోనే టికెట్ కన్ఫామ్ చేసిన అధిష్టానం.. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి వర్గం అభ్యంతరం తెలపడంతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. అభ్యర్థిని తప్పనిసరిగా మార్చాల్సిందేనని చల్లా వర్గం పట్టుబట్టడంతో అధిష్టానం పునరాలోచనలో భాగంగా చల్లా సూచించిన విజేయుడికి టికెట్ ఇచ్చారు. చివరికి ఈ విషయంలో ఎమ్మెల్సీ చల్లా వర్గం పంతం నెగ్గించుకుంది. నామినేషన్ల స్వీకరణకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో అభ్యర్థి మార్పుపై గులాబీ బాస్ తుది నిర్ణయాన్ని వెల్లడించారు. అబ్రహం స్థానంలో చల్లా వెంకట్రామిరెడ్డి వర్గానికి చెందిన విజేయుడికి మంత్రి కేటీఆర్ బీ ఫామ్ ఇచ్చారు. విజేయుడి గెలుపు బాధ్యత తనదేనని చల్లా వెంకట్రామిరెడ్డి అధిష్టానానికి హామీ ఇచ్చినట్లు సమాచారం. దీంతో అభ్యర్థి మార్పుపై అధిష్టానం నిర్ణయం తీసుకుందని గులాబీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**ఇండిపెండెంట్‌గా బరిలో అబ్రహం**

సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం మాత్రం పోటీ చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. తాను గెలవకపోయినా చల్లా హవాను అడ్డుకున్న వాడిని అవుతానని ముఖ్య అనుచరుల వద్ద వెల్లడించినట్లు సమాచారం. ఇండిపెండెంట్‌గా బరిలో దిగాలని స్థానిక నేతలు, ప్రజలు ఒత్తిడి తేస్తున్నట్లు ఆయన వర్గం తెలుపుతోంది. దళిత ఎమ్మెల్యేపై రెడ్డిల పెత్తనం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. రెడ్డిల చేతిలో కీలు బొమ్మగా ఉండేకంటే ఎమ్మెల్యే పదవిని వదులుకునేందుకే అబ్రహం సిద్ధపడ్డాడని పేర్కొన్నారు. అందుకే బీ ఫామ్ లభించలేదని ఆయన వర్గం వెల్లడిస్తోంది. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ఆగడాలను, పెత్తనాన్ని అడ్డుకున్నందుకే సీటు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేడు లేదా రేపు అబ్రహం తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# బీసీ సీఎం హామీ బూటకం!

- పార్టీ బీసీ అధ్యక్షుడిని తొలగించారు
- ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఓట్ల కోసం ప్రధాని నరేంద్ర మోడీ సైతం బూటకపు మాటలు మాట్లాడుతున్నారని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ బీసీ నినాదం ఓ నాటకమని ఆమె పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం బీసీలకు చేసిందేమీ లేదని స్పష్టం చేశారు. దేశంలో వెనకబడిన తరగతులకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా న్యాయం చేసింది కేవలం తెలంగాణలోని కేసీఆర్ సర్కారు మాత్రమేనని తెలిపారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ఆదుకుంటున్నది వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. బీసీలపై మోడీ సర్కారుకు ప్రేమే ఉంటే, కులగనన ఎందుకు చేపట్టలేదని నిలదీశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయని పార్టీ ఇప్పుడు ఆ సామాజికవర్గం గురించి మాట్లాడడం కేవలం ఓట్ల రాజకీయమేనని పేర్కొన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి రాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకొని అన్ని వర్గాలకు అవసరమైన పనులను చేస్తున్నారని కవిత చెప్పారు.

**కరెంటుపై కట్టుకథలు మానండి: కిషన్‌రెడ్డికి సూచన**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై భారాస ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు సరఫరా పై కట్టు కథలు చెప్పడం మానేయాలని కిషన్ రెడ్డికి కల్వకుంట్ల కవిత సూచించారు. పెద్దపల్లిలో ఎన్టీపీసీ విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణకు మోడీ ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తోందంటూ కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్ (ట్విట్టర్)లో చేసిన పోస్ట్‌కు కల్వకుంట్ల కవిత ధీటుగా కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ విద్యుత్తు పీక్ డిమాండ్ 15,500 మెగా వాట్లుగా ఉంటే ఎన్టీపీసీ ద్వారా తెలంగాణకు కేవలం 680 మెగావాట్లు మాత్రమే సరఫరా అవుతుందని కవిత తెలిపారు. అంటే తెలంగాణ వినియోగిస్తున్న విద్యుత్తులో పెద్దపల్లి ఎన్టిపిసి ద్వారా వస్తున్నది కేవలం నాలుగు శాతం మాత్రమేనని స్పష్టం చేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వమే నిరంతర విద్యుత్తును అంద జేస్తుందంటూ అబద్దాలను వ్యాప్తి చేయవద్దని సూచించారు.

**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY KAKINADA**
KAKINADA - 533 003, Andhra Pradesh, India

**X CONVOCATION** Date: 08-11-2023

The X Convocation of Jawaharlal Nehru Technological University Kakinada, Kakinada is tentatively scheduled to be held in the month of February 2024 for the students who have completed degree programmes in the academic year 2022-23. The date and venue of Convocation, Gold Medalist details, fee and other details can be viewed from www.jntuk.edu.in or www.od.jntuk.online The application can be submitted ONLINE from 08.11.2023 through the web link www.jntuk.edu.in or www.od.jntuk.online The last date for the submission of online application is 31.12.2023.

Sd/- Registrar

**RAIN INDUSTRIES LIMITED**
CIN: L26942TG1974PLC001693
Regd. Office : "Rain Center", 34, Srinagar Colony, Hyderabad-500 073, Telangana State, India.
Ph.No.: 040-40401234; Email: secretarial@rain-industries.com / www.rain-industries.com

**సెప్టెంబరు 30, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్ చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల (సారాంశం) యొక్క నివేదిక**

(రూపాయలు మిలియన్‌లలో ప్రతి వాటా డేటా మినహా)

| వివరములు | కన్సాలిడేటెడ్ | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన గత సంవత్సరం |
| | సెప్టెంబరు 30, 2023 | జూన్ 30, 2023 | సెప్టెంబరు 30, 2022 | సెప్టెంబరు 30, 2023 | సెప్టెంబరు 30, 2022 | డిసెంబర్ 31, 2022 |
| | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి |
| నిర్వహణల నుండి రాబడి | 41,602.64 | 46,271.47 | 55,770.99 | 1,40,409.05 | 1,55,541.86 | 2,10,109.97 |
| కాలం/ సంవత్సరం కొరకు నికర లాభం /(నష్టం) (కంపెనీ యొక్క స్వంతదారులకు అన్వయించబడుతుంది) | (901.71) | 1,656.45 | 4,032.23 | 1,808.46 | 13,491.24 | 14,386.45 |
| మొత్తం సమగ్ర ఆదాయం/(నష్టం) కాలానికి /సంవత్సరానికి (నికర లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం, పన్నుయొక్క నికరం కలిగియున్నది.) (కంపెనీ యొక్క స్వంతదారులకు అన్వయించబడుతుంది) | (1,637.99) | 673.56 | 3,678.93 | (356.96) | 16,891.59 | 23,512.59 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఐఎన్ఆర్ 2/- ప్రతి వాటాకు) | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 |
| రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధంగా రీవాల్యూయేషన్ రిజర్వులు మినహా | | | | | 83,595.68 | |
| ప్రతి వాటా ఆర్జనలు/(నష్టం) - బేసిక్ మరియు డైల్యూటెడ్ (ఐఎన్ఆర్ 2/- చొప్పున) | (2.68) | 4.93 | 11.99 | 5.38 | 40.11 | 42.77 |

| వివరములు | స్టాండ్ అలోన్ | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన గత సంవత్సరం |
| | సెప్టెంబరు 30, 2023 | జూన్ 30, 2023 | సెప్టెంబరు 30, 2022 | సెప్టెంబరు 30, 2023 | సెప్టెంబరు 30, 2022 | డిసెంబర్ 31, 2022 |
| | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి |
| నిర్వహణల నుండి రాబడి | 475.17 | 264.91 | 104.92 | 893.69 | 349.96 | 540.74 |
| కాలం/ సంవత్సరం కొరకు నికర లాభం | 233.76 | 352.19 | 324.41 | 576.08 | 276.87 | 277.47 |
| మొత్తం సమగ్ర ఆదాయం/కాలానికి /సంవత్సరానికి (నికర లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం, పన్నుయొక్క నికరం కలిగియున్నది.) | 233.90 | 351.92 | 324.41 | 575.95 | 276.87 | 277.46 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఐఎన్ఆర్ 2/- ప్రతి వాటాకు) | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 |
| రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధంగా రీవాల్యూయేషన్ రిజర్వులు మినహా | | | | | 8,360.60 | |
| ప్రతి వాటా ఆర్జనలు- బేసిక్ మరియు డైల్యూటెడ్ (ఐఎన్ఆర్ 2/- చొప్పున) | 0.69 | 1.05 | 0.96 | 1.71 | 0.82 | 0.82 |

సూచనలు:
1) SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్‌లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. కంపెనీ యొక్క ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలి డేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరాలు కంపెనీ వెబ్‌సైట్ www.rain-industries.com పై BSE లిమిటెడ్ వెబ్‌సైట్ www.bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ www.nseindia.com పై లభిస్తాయి.
2) ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు వరుసగా నవంబర్ 6, 2023న మరియు నవంబర్ 07, 2023న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.

For and on behalf of the Board of Directors
RAIN INDUSTRIES LIMITED

N Radha Krishna Reddy
Managing Director
DIN: 00021052

Place : Hyderabad
Date : November 07, 2023

# A third of Bihar survives on less than ₹200 a day

**1ST PART OF CASTE SURVEY RELEASED** ▶ **NITISH SAYS BILL SOON TO RAISE QUOTA TO 65%**

ARCHIS MOHAN
New Delhi, 7 November

More than a third, or 34.13 per cent, of the 29.7 million families in Bihar live in poverty, surviving on a daily income of ₹200 or less, according to a detailed report of the caste survey the Bihar government tabled in the Legislative Assembly on Tuesday.

The Bihar government released the first part of its caste survey, conducted earlier this year, on October 2, which enumerated the state's population at 130 million, comprising 27.12 per cent Other Backward Classes (OBCs), 36.01 per cent Extremely Backward Classes (EBCs), 19.65 per cent Scheduled Castes (SCs), 1.68 per cent Scheduled Tribes (STs), and 15.52 per cent General category, including upper-caste Hindus and Muslims.

On Tuesday, the second day of the five-day Assembly session, Bihar Chief Minister Nitish Kumar said his government would bring in a Bill in the current session to increase the extent of caste-based quotas in the state. He said the state government would increase the quota to 65 per cent from the current 50 per cent.

Kumar said his government planned to provide an assistance of ₹2 lakh each to the 9.4 million poor families who live on less than ₹6,000 a month for taking up some form of economically productive work. He said the government also planned to give ₹1 lakh to each family identified as homeless, and reiterated the demand that the Centre give Bihar special category status.

"We have estimated that the state will have to bear an additional burden of ₹2.51 lakh crore (₹2.51 trillion) to improve the lot of the poor," he said.

According to the report, the incidence of poverty is worse among the state's SCs, at 42.78 per cent, and STs, at 42.91 per cent. They have to make do with ₹200 or less daily.

Among the SCs, poverty among the Musahars was 54.56 per cent, Doms 53.1 per cent, and Nats 49.06 per cent.

Among the STs, Santhals were the poorest at 52.09 per cent.

The survey said poverty among OBCs and EBCs was nearly the same at 33 per cent. In the 'General' category, Hindu and Muslim upper castes, it was 25 per cent. The report found that the literacy rate had risen from 69.8 per cent (2011 Census) to 79.8 per cent in the state.

The caste survey's poverty estimates are similar to the NITI Aayog's multidimensional poverty index, released in July this year. The NITI Aayog index stated that the proportion of Bihar's multidimensional poor reduced from 51.89 per cent in 2015-16 to 33.76 per cent in 2019-21, a drop of 18.13 percentage points, the sharpest in India. Its analysis, which compared the National Family Health Survey-4 (2015-16) and NFHS-5 (2019-21), found that 22.5 million people escaped multidimensional poverty in Bihar in the last five years but clarified that the estimates might not fully assess the pandemic's effect on poverty as more than 70 per cent of the NFHS-5 data was collected before the outbreak of the disease.

The state has also improved its sex ratio from 918 to 953 women per 1,000 men. The report said more than 5 million people of Bihar lived outside the state in search of livelihood or better education opportunities, including 217,000 living abroad. Those pursuing studies in other states numbered about half a million.

According to the data, of the 25 per cent poor among the upper castes, poverty was high for Bhumihars (27.58 per cent) while lowest among the numerically minuscule Kayasthas (13.83 per cent). Among the OBCs, more than 35 per cent of the Yadavs live on less than ₹6,000 a month, while among the Kurmis, the caste to which Nitish Kumar belongs, nearly 30 per cent of the people earn a similar amount.

The report found that 6.68 per cent of the Kayasthas had government jobs, while the number was 3.6 per cent for the Brahmins, 4.99 per cent for the Bhumihars, 3.81 per cent for the Rajputs, 3.11 per cent for the Kurmis and 1.55 per cent for the Yadavs. It stated only 0.13 per cent of the families owned a tractor, 0.44 per cent a four-wheeler, and 3.8 per cent a two-wheeler.




## THE FINDINGS

- **34.13%** of Bihar's **29.7 million** families live in poverty
- **9.44 million** families in Bihar survive on **₹200** or less a day
- Incidence of poverty nearly **43%** among SCs and STs
- **33%** of OBCs and EBCs, and **25%** of 'general' category poor
- Literacy rate improved from **69.8%** (2011 Census) to **79.8%**
- Gender ratio improved from **918** to **953**
- More than **5 mn** people from Bihar lived outside
- **3.8%** own two-wheelers, **0.44%** own four-wheelers
- In July 2023, NITI Aayog estimated **33.76%** multidimensional poverty in Bihar

## Nitish's 'population control' remark sparks row

Bihar Chief Minister Nitish Kumar's comment on the importance of women's education to control the population raised a storm on Tuesday with the opposition Bharatiya Janata Party (BJP) tearing into him.

Emphasising the importance of education among women to control the population, Kumar put forward a vivid description how an educated woman can restrain her husband during sexual intercourse. "The husband's acts led to more births. However, with education, a woman knows how to restrain him... this is the reason the numbers (of births) are coming down," he said. "You, journalists also understand it well. Earlier it (fertility rate) was 4.3, but it has now reached 2.9. Soon we will reach 2."



The BJP charged Kumar with "bringing shame" to the state's women by speaking of the procreation process in detail. However, Deputy Chief Minister Tejashwi Yadav defended Kumar, stating that whatever he said should be seen from the right perspective. PTI

## 71% TURNOUT IN CHHATTISGARH AMID VIOLENCE, MIZORAM 77%



**A provisional turnout of around 71 per cent was recorded till 5 pm in the first phase of Chhattisgarh Assembly elections for 20 seats on Tuesday, voting for which was held in separate time slots, amid Naxalite violence and boycott calls, officials said. Four security personnel were injured in an encounter with Naxalites in Sukma district while a CRPF commando sustained injuries in an IED blast in the same district. In Mizoram, elections were held peacefully with over 77 per cent of 857,000 electors exercising their franchise at 6 pm, officials said. The voting percentage is likely to touch 80 per cent as final reports are yet to come from far-flung districts, Additional Chief Electoral Officer H Lianzela said. In 2018, the overall voter turnout was 81.61 per cent.**

PHOTO: PTI

# Govt can't 'pick and choose' names from collegium resolutions, says SC

BHAVINI MISHRA
New Delhi, 7 November

The Supreme Court on Tuesday expressed its displeasure against the central government's "pick and choose" approach in accepting names from the collegium resolutions for judges' appointments.

"This pick-and-choose must stop. This is not an off-hand remark, but something I have discussed with the collegium," Justice Sanjay Kishan Kaul said.

The Bench, also comprising Justice Sudhanshu Dhulia, said if appointments were done in a selective manner, it would deter young lawyers from joining the bench.

THIS PICK-AND-CHOOSE MUST STOP. THIS IS NOT AN OFF-HAND REMARK, BUT SOMETHING I HAVE DISCUSSED WITH THE COLLEGIUM

JUSTICE SANJAY KISHAN KAUL



"In recommendations made recently, selective appointments have been made. This is also a matter of concern. If some appointments are made while others are not, the inter-se seniority is disturbed. This is hardly conducive to persuading successful lawyers to join the Bench," it said.

The court conveyed its concerns to the Attorney General (AG) for India, R Venkataramani, regarding certain proposals made by the collegium for the transfer of High Court judges pending with the Centre.

Justice Kaul cited the example of recent appointments cleared for the Punjab and Haryana High Court, where the Supreme Court collegium had recommended the elevation of five advocates as judges but the Centre only cleared three of them.

Justice Kaul said several recent appointments made by the Centre were along the same lines. "We hope the situation does not come to a pass that the collegium or this court takes a decision that is not palatable," the Bench observed.

The Bench noted in its order that 14 first-time recommendations and five reiterated recommendations were currently pending with the Centre.


**RAIN INDUSTRIES LIMITED**
CIN: L26942TG1974PLC001693
Regd. Office : "Rain Center", 34, Srinagar Colony, Hyderabad-500 073, Telangana State, India.
Ph.No.: 040-40401234; Email: secretarial@rain-industries.com / www.rain-industries.com

**Statement of Unaudited Standalone and Consolidated Financial Results (Extract) for the Quarter and Nine Months ended September 30, 2023**

(Rupees in Millions except per share data)

| Particulars | Consolidated | | | | | |
|---|---|---|---|---|---|---|
| | Quarter ended | | | Nine months ended | | Pr.Year ended |
| | Sept 30, 2023 | June 30, 2023 | Sept 30, 2022 | Sept 30, 2023 | Sept 30, 2022 | Dec. 31, 2022 |
| | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Audited |
| Revenue from operations | 41,602.64 | 46,271.47 | 55,770.99 | 1,40,409.05 | 1,55,541.86 | 2,10,109.97 |
| Net Profit/(loss) for the period/year (Attributable to Owners of the Company) | (901.71) | 1,656.45 | 4,032.23 | 1,808.46 | 13,491.24 | 14,386.45 |
| Total comprehensive income/(loss) for the period/year (Comprising net profit and other comprehensive income, net of tax) (Attributable to Owners of the Company) | (1,637.99) | 673.56 | 3,678.93 | (356.96) | 16,891.59 | 23,512.59 |
| Paid-up equity share capital (Face value of INR 2/- per share) | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year) | | | | | | 83,595.68 |
| Earnings/(loss) Per Share - Basic and Diluted (of INR 2/- each) | (2.68) | 4.93 | 11.99 | 5.38 | 40.11 | 42.77 |

| Particulars | Standalone | | | | | |
|---|---|---|---|---|---|---|
| | Quarter ended | | | Nine months ended | | Pr.Year ended |
| | Sept 30, 2023 | June 30, 2023 | Sept 30, 2022 | Sept 30, 2023 | Sept 30, 2022 | Dec. 31, 2022 |
| | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Audited |
| Revenue from operations | 475.17 | 264.91 | 104.92 | 893.69 | 349.96 | 540.74 |
| Net Profit for the period/year | 233.76 | 352.19 | 324.41 | 576.08 | 276.87 | 277.47 |
| Total comprehensive income for the period/year (Comprising net profit and other comprehensive income, net of tax) | 233.90 | 351.92 | 324.41 | 575.95 | 276.87 | 277.46 |
| Paid-up equity share capital (Face value of INR 2/- per share) | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year) | | | | | | 8,360.60 |
| Earnings Per Share - Basic and Diluted (of INR 2/- each) | 0.69 | 1.05 | 0.96 | 1.71 | 0.82 | 0.82 |

Notes:
1. The above is an extract of the detailed format of Quarterly unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The details of unaudited Standalone and Consolidated Financial Results of the Company are available on the Company's website www.rain-industries.com, on the BSE Limited's website www.bseindia.com and on the National Stock Exchange of India Limited's website www.nseindia.com.
2 The unaudited Standalone and Consolidated Financial Results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on November 6, 2023 and November 7, 2023 respectively.

For and on behalf of the Board of Directors
RAIN INDUSTRIES LIMITED

N Radha Krishna Reddy
Managing Director
DIN: 00021052

Place : Hyderabad
Date : November 07, 2023



APOLLO TYRES LTD

**Apollo Tyres' net profit up 164%**

**EXTRACT OF UNAUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2023**

₹ Million

| S. No. | PARTICULARS | QUARTER ENDED | | HALF YEAR ENDED | YEAR ENDED |
|---|---|---|---|---|---|
| | | 30.09.2023 | 30.09.2022 | 30.09.2023 | 31.03.2023 |
| | | (UNAUDITED) | | | (AUDITED) |
| 1 | Total income from operations | 62,795.65 | 59,560.47 | 125,241.45 | 245,681.30 |
| 2 | Net profit / (loss) for the period (before tax and exceptional items) | 6,922.23 | 2,384.38 | 12,818.22 | 14,046.10 |
| 3 | Net profit / (loss) for the period before tax (after exceptional items) | 6,800.15 | 2,384.38 | 12,564.16 | 14,271.87 |
| 4 | Net profit / (loss) for the period after tax (after exceptional items) | 4,742.51 | 1,793.91 | 8,711.59 | 10,458.44 |
| 5 | Total comprehensive income for the period [comprising profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax)] | 1,925.62 | (1,609.19) | 6,899.33 | 12,732.67 |
| 6 | Paid up equity share capital (equity shares of ₹1 each) | 635.10 | 635.10 | 635.10 | 635.10 |
| 7 | Reserves excluding revaluation reserves | | | | 125,115.67 |
| 8 | Securities premium account | 31,317.67 | 31,317.67 | 31,317.67 | 31,317.67 |
| 9 | Net worth | 129,823.37 | 110,241.25 | 129,823.37 | 125,781.99 |
| 10 | Paid up debt capital | 47,688.40 | 62,942.39 | 47,688.40 | 55,876.50 |
| 11 | Outstanding redeemable preference shares | - | - | - | - |
| 12 | Debt equity ratio (in times) | 0.37 | 0.57 | 0.37 | 0.44 |
| 13 | Earnings per share (of ₹1 each) (not annualised): Basic (₹) Diluted (₹) | 7.47 7.47 | 2.82 2.82 | 13.72 13.72 | 16.47 16.47 |
| 14 | Capital redemption reserve | 44.40 | 44.40 | 44.40 | 44.40 |
| 15 | Debenture redemption reserve | 1,039.50 | 1,039.50 | 1,039.50 | 1,039.50 |
| 16 | Debt service coverage ratio (in times)# | 2.30 | 1.13 | 2.30 | 1.93 |
| 17 | Interest service coverage ratio (in times) | 7.49 | 4.92 | 7.13 | 5.46 |

# Based on TTM (Trailing Twelve Months)

**Notes:**

1 The key standalone financial information of the Company is as under:

₹ Million

| PARTICULARS | QUARTER ENDED | | HALF YEAR ENDED | YEAR ENDED |
|---|---|---|---|---|
| | 30.09.2023 | 30.09.2022 | 30.09.2023 | 31.03.2023 |
| | (UNAUDITED) | | | (AUDITED) |
| Total income from operations | 44,067.00 | 42,519.40 | 88,199.64 | 173,010.19 |
| Net profit for the period before tax (after exceptional items) | 5,300.35 | 1,134.88 | 9,961.89 | 8,117.67 |
| Net profit for the period after tax (after exceptional items) | 3,442.24 | 657.42 | 6,468.78 | 5,199.46 |

2 The above is an extract of the detailed format of quarter and half year ended September 30, 2023 financial results filed with the stock exchanges under Regulation 33 and 52 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter and half year ended September 30, 2023 financial results (Consolidated/Standalone) are available on the stock exchange websites (National Stock Exchange of India Limited (www.nseindia.com) & BSE Limited (www.bseindia.com)) and on the Company's website (www.apollotyres.com).

3 For the other line items referred in Regulation 52(4) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, pertinent disclosures have been made to the National Stock Exchange of India Limited (www.nseindia.com) & BSE Limited (www.bseindia.com) and can be accessed on Company's website (www.apollotyres.com).

4 The Ministry of corporate affairs vide its notification dated March 31, 2023 notified an amendment under Ind AS 12, Income Taxes in relation to the recognition of deferred tax related to assets and liabilities arising from a single transaction. This amendment, along with the transition provisions for the impact related to comparative and earlier periods, is effective from April 1, 2023.

Consequently, the Group has recognised the cumulative impact of deferred tax liability as at March 31, 2023 amounting to ₹ 2,995.84 million in quarter ended June 30, 2023. Out of this, amount of ₹ 2,407.92 million has been adjusted from opening balance of retained earnings as on April 1, 2022. Further, amounts of ₹ 150.61 million, ₹ 283.75 million and ₹ 587.92 million has been disclosed in the comparative periods presented (i.e. for the quarter ended September 30, 2022, half year ended September 30, 2022 and year ended March 31, 2023 respectively) as deferred tax expense in the consolidated statement of profit and loss in accordance with the applicable transition provisions. Further, the impact for the quarter ended September 30, 2023, June 30, 2023 and half year ended September 30, 2023 amounting to ₹ 13.72 million, ₹ 16.01 million and ₹ 29.73 million respectively have also been recognised and disclosed as deferred tax expense in these consolidated financial results.

Accordingly, profit after tax for the periods presented in the consolidated financial results are lower by respective amounts stated above for the quarter ended September 30, 2023, June 30, 2023, September 30, 2022, half year ended September 30, 2023, September 30, 2022 and year ended March 31, 2023. Similarly, the basic and diluted EPS for these respective periods are lower by ₹ 0.02, ₹ 0.03, ₹ 0.24, ₹ 0.05, ₹ 0.45 and ₹ 0.93 per share.

APOLLO TYRES LTD

CIN: L25111KL1972PLC002449
Regd. Office: 3rd Floor, Areekal Mansion, Panampilly Nagar, Kochi 682036, Kerala, India.
Corporate Office: Apollo House, 7 Institutional Area, Sector 32, Gurugram 122001, India.

Tel.: +91 484 4012046, Fax: +91 484 4012048
Email: investors@apollotyres.com, www.apollotyres.com

Place : Gurugram
Date : November 7, 2023

For and on behalf of the Board of Directors of Apollo Tyres Ltd

Sd/-

ONKAR KANWAR
CHAIRMAN